కథ

# మూగసైగ

గుండెబోయిన శ్రీనివాస్

**'ఎందుకూ పనికిరానివాడు ఎందుకు పనికొస్తాడ్రా?' మిత్రబృందాన్ని ప్రశ్నించాడు యాదగిరి.**

**అవును! ఎందుకు పనికొస్తాడు? గిరిని ఎదురు ప్రశ్నించారు మిత్రులంతా.**

**'అవతారాలెత్తడానికి!' జవాబిచ్చాడు యాదగిరి.**

**'అవతారాలెత్తడం అంత సులభమా!' ఆశ్చర్యం వ్యక్తం చేశాడు వీరమల్లు.**

**'అవును! మిగతా పనులకంటే చాలా సులభం!' ధీమాగా అన్నాడు యాదగిరి.**

'ఎందుకు సులభం?' అనుమానంగా అడిగాడు వీరమల్లు.

'ఎందుకంటే! దేవున్ని అనుమానించే దేశం మనది కాదు కాబట్టి!'

'ఒక్క ముక్క అర్థం కాలేదు. కాస్త అర్థమయ్యేట్టు చెప్పు' మందలింపుగా అన్నాడు వీరమల్లు.

'అయితే వినండి. అందరిలాగా మనం దేశం నాకేమిచ్చిందని అడగదలచుకోలేదు' అన్నాడు యాదగిరి.

'మరి!' అర్థోక్తిలో ఆగాడు వీరమల్లు.

'ఈ దేశానికే మనమొక దేవున్ని ఇవ్వబోతున్నాం', అని మిత్రుల ముఖాల్లోకి చూశాడు. వాళ్ళు ఒకరి ముఖాలు ఒకరు చూసుకున్నారు.

'ఆ చెప్పే విషయమేదో కాస్త అర్థమయ్యేట్లు చెప్పిచావొచ్చు కదా!' విసుక్కున్నాడు వీరమల్లు.

ఏం లేదు మనమంతా కలసి జనానికి ఒక కొత్త బాబాను అందివ్వబోతున్నాం అన్నాడు గిరి. 'ఏదో ఉపాధి గురించి చెబుతావేమోనని ఆశగా చూస్తుంటే ఇదా నువ్వు చెప్పేది' పెదవి విరిచాడు వీరమల్లు.

ఇది కూడా ఉపాధి మార్గమే! జాగ్రత్తగా వింటే మీకే అర్థమౌతుంది. 'మరయితే బాబాగా మారబోయే ఆ బడుద్ధాయి ఎవడో?' కాస్త వ్యంగ్యంగా అన్నాడు వీరమల్లు. 'ఎవడైనా కావచ్చు!' బదులిచ్చాడు గిరి.

అంటే మన నత్తిగాడు, అదే మన సత్తిగాడు కూడా బాబాగా మారొచ్చా? కొంటెగా అన్నాడు వీరమల్లు. 'సత్తిగాడు కూడా ఏమిటి? సత్తిగాడే మన బాబా!' ప్రకటించేశాడు యాదగిరి. వాన్ని నాలుగు తన్నులు తంతే రెండు మాటలు కూడా నోటి నుండి సరిగా రాలవు, వాడు బాబా ఏమిట్రా? తన సందేహాన్ని గిరి ముందుంచాడు వీరమల్లు. అరె! వాడికి నత్తి కదరా! దాని వల్ల నష్టం వాటిల్లదా? ఆశ్చర్యంగా అడిగాడు నర్సింహులు. నష్టం వాడికా? మనకా? ఎదురు ప్రశ్నించాడు యాదగిరి.

'మనకే!' అన్నాడు నర్సింహులు.


'నీ అంచనా తప్పురా!' ఎందుకంటే నత్తి వాడికి నష్టం! మనకు మాత్రం లాభం! ఒకవేళ ఎవడైనా తెలివైనవాన్ని తెచ్చిపెడితే వాడు రేపు మనకు ఎదురు తిరిగే ప్రమాదముంది. వీడైతే బయట నోరెత్తడు' అన్నాడు గిరి. 'ఒకవేళ వాడు నోరు విప్పితే మన బండారం బయటపడదా?' అనుమానంగా అడిగాడు నర్సింహులు. మన బండారమే అని ఏమిటి వాడి బండారం కూడా బయట పడుతుంది కదా? అయినా నన్ను పూర్తిగా చెప్పనివ్వరా? కాస్త విసుక్కున్నాడు గిరి.

సరే! సరే! అలాగే చెప్పమన్నారు మిత్రులిద్దరూ. అయితే వినండి అంటూ గిరి కొనసాగించాడు.


'దేశంలో లాభసాటి వ్యాపారం ఎక్కువగా ఇప్పుడు దేవుడి చుట్టే జరుగుతోంది. కాబట్టి మనం కూడా దేవున్ని నమ్ముకునే గోదాలోకి దిగబోతున్నాం!' అని ఆగాడు.

మరి పెట్టుబడో? అనుమానం వ్యక్తం చేశాడు వీరమల్లు.

'నమ్మకమే పెట్టుబడిరా నాయనా' అన్నాడు గిరి.



వీరమల్లు, నర్సింహులు డిగ్రీలు పూర్తి చేశారు. యాదగిరి పొలిటికల్ సైన్స్‌లో పి.జి. చేశాడు. మిగతా ఇద్దరు మిత్రులైన సత్యం వినయ్‌లు వీళ్ళు ముగ్గురికి చిన్ననాటి నుండి మిత్రులు. వినయ్ ఫిలాసఫీలో డాక్టరేట్ చేశాడు. సత్యానికి నత్తి. ఎక్కడైనా దాదాపు మాట్లాడకుండా ఉండడానికే ఎక్కువ ప్రయత్నం చేస్తాడు. మిగతా ఇద్దరితో బయటనే మాట్లాడిన యాదగిరి తన పథకాన్ని వీళ్లకు వివరించేందుకే ఇక్కడ కలిసాడు. యాదగిరికి వీళ్ళిద్దరూ నమ్మకంగా ఉంటారు.



అదే! రోజువారీ ఖర్చులకు డబ్బులు వెచ్చించేదెవరు? మళ్ళీ ప్రశ్నించాడు వీరమల్లు.

'ఇంకెవరు? ప్రజలే! ప్రజల డబ్బుతో వ్యాపారం చెయ్యాలి. లాభం వచ్చిందంటే మనది. మునిగితే జనాలది' అన్నాడు గిరి. 'అదంతా సరేరా! ముందు చెప్పే విషయం ముగించు' అన్నాడు నర్సింహులు. గిరి మళ్ళీ చెప్పసాగాడు. 'జిల్లా కేంద్రానికి ముప్పై కిలోమీటర్ల దూరంలో ప్రధాన రహదారిని ఆనుకొని ప్రభుత్వ భూమి ఉంది. సమయం చూసి మెల్లగా అందులో ఒక పాక వేద్దాం!' అన్నాడు.

'పాక వేయడమంటే పాగా వేయడమే కదా మామా!' గిరి మాటలకు అడ్డుపడ్డాడు వీరమల్లు. 'వేసినట్టే! కానీ వేసిన పాకను వేసినట్లే ఉండేటట్లు చూడాలంటే మనం రకరకాల వేషాలు వెయ్యాల్సి ఉంటుంది. ఈ విషయం వదిలెయ్యి. మన బాబాకు 'నత్తి' కనుక, వాడిది అతి క్లుప్త ప్రసంగం! దానికి వ్యాఖ్యానం జోడిస్తూ భక్తుల ప్రశ్నలకు మన వినయ్ సమాధానాలిస్తూ వ్యవహారమంతా నడిపిస్తాడు. 'ఏంటీ! వినయ్ సమాధానాలిస్తాడా? అంటే ఒప్పుకున్నాడా? ఆత్రుతతో అడిగాడు వీరమల్లు. లేదు! ఒప్పుకోలేదు! విదేశాలకు వెళ్దామని 'వీసా' కోసం ప్రయత్నిస్తున్నవాన్ని మన కోసం ఒప్పించి, రప్పించా! కొన్ని షరతులతో ఒప్పుకున్నాడు.

ఇక ఆశ్రమ బాగోగులు చూసే బాధ్యత వీరమల్లూ నీదేరా. ప్రచారం బాధ్యత అంతా నర్సింహులు చూసుకుంటాడు. బయటి విషయాలన్నీ నేను చూసుకుంటాను సరేనా అన్నాడు గిరి మిత్రులిద్దరిని ఉద్దేశించి. "అసలే నిరుద్యోగం. రెండు పూటలా నమ్మకంగా తిండి దొరుకుతుంది అంటే సరే అనకపోవడానికి వేరే ఏం కారణం ఉంటుంది చెప్పు" అన్నాడు వీరమల్లు. వీరమల్లు, నర్సింహులు డిగ్రీలు పూర్తి చేశారు. యాదగిరి పొలిటికల్ సైన్స్‌లో పి.జి. చేశాడు. మిగతా ఇద్దరు మిత్రులైన సత్యం వినయ్‌లు వీళ్ళు ముగ్గురికి చిన్ననాటి నుండి మిత్రులు. వినయ్ ఫిలాసఫీలో డాక్టరేట్ చేశాడు. సత్యానికి నత్తి. ఎక్కడైనా దాదాపు మాట్లాడకుండా ఉండడానికే ఎక్కువ ప్రయత్నం చేస్తాడు.

మిగతా ఇద్దరితో బయటనే మాట్లాడిన యాదగిరి తన పథకాన్ని వీళ్లకు వివరించేందుకే ఇక్కడ కలిసాడు. యాదగిరికి వీళ్ళిద్దరూ నమ్మకంగా ఉంటారు. "బండ మీద పావుశేరు" పుట్టించుకునే తెలివితేటలున్నవాడని యాదగిరికి పేరుంది. అందుకే చదువులో దిట్ట అయిన వినయ్‌ని తన పథకంలో భాగస్వామిని చేశాడు. ఎలాంటి విషయం మీదనైనా సహేతుకంగా మాట్లాడి ఒప్పించగలిగిన శక్తి యుక్తులున్నవాడిగా అతనికి (వినయ్‌కు) పేరుంది. యాదగిరి మరొక్కసారి మిత్రులను ఏదైనా అభ్యంతరముంటే చెప్పండన్నాడు. ఎవరూ మాట్లాడకపోవడంతో తానే కొనసాగించాడు, 'ముందు మనం ప్రచారాన్ని ప్రారంభించాలి' అన్నాడు.

'ఆశ్రమమే తయారు కాలేదు. అప్పుడే ప్రచారమా' ఆశ్చర్యాన్ని వ్యక్తం చేశాడు వీరమల్లు.

'పార్టీ పుట్టుకకు పది నెలల నుండే ప్రచారాన్ని ఉధృతం చేస్తున్న రోజుల్రా ఇవి. ప్రచారం కూడా పాగా వెయ్యడంలో ఒక భాగమే' అన్నాడు గిరి. ఆ తరువాత మిత్రులను వెంటేసుకొని కొందరు దాతలను కలిశాడు. కొన్ని విరాళాలు పోగేసుకొచ్చాడు. అనంతరం అంతా కలిసి ఆశ్రమం వేయబోయే ప్రభుత్వ భూమిని పరిశీలించాడు. దాదాపు ఐదెకరాల పనే ఉంటుంది. పరిసర గ్రామాల ప్రజల వద్దకు వెళ్ళి వాసాలు, మొగురాలు, తాటికమ్మలు పొరుక సంపాదించుకొచ్చారు. ఇటు పాక తయారవుతుంటే అటు వినయ్ పర్యవేక్షణలో సత్యానికి బాబాగా వ్యవహరించే తీరుపై శిక్షణ ప్రారంభించారు. తాటికమ్మల గుడిసె. అందులో బాబాకు ప్రత్యేక గది. దానిలో పెద్ద హుండీ ఏర్పాటు చేశారు. గుడిసె చుట్టూ పొరుకతో ఎనుగు నాటారు. దూరాన్నుంచి చూస్తే అది ఒక చిన్న సైజు కోళ్ళఫారమ్ లాగా కనిపిస్తుంది. 'మొత్తానికి ఆశ్రమాన్ని నిలబెట్టాం. ఇక బాబాను అందులో కూర్చోబెట్టాలి' అన్నాడు గిరి మిత్రులతో. ఇందులో హుండీ ఒక్కటే గట్టిది. మిగతావన్నీ వట్టివే మామా' వీరమల్లు వ్యాఖ్యానం. 'హుండీ గట్టిగా ఉంటే మిగతావన్నీ అవే గట్టిపడతాయి' గిరి సమాధానమిచ్చాడు.

'ఇంతకీ మన బాబా గారి మతమేమిట్రా' సందేహం వ్యక్తం చేశాడు నర్సింహులు.

'హిందూ, ముస్లిమ్, క్రిస్టియన్ ఒకటేమిటి అన్ని మతాలూ వాడివే! తప్పు తప్పు! అతడివే'.

'అంటే మనవాడు సంకరబాబానా?'

'దేవుళ్ళతో పాటు జాతి కూడా సంకరమైన దేశం మనది. స్వచ్ఛం అనే పదానికి స్వచ్ఛమైన అర్థం మనకు ఎక్కడ ఏడ్చి చచ్చింది? ఇక్కడ కల్తీ ఒక్కటే నిఖార్సయినది! మిగతావన్నీ కల్తీలే! నిప్పుకు చెదలంటదు! డబ్బుకు మతముండదు. మన బాబాది డబ్బు మతం' వివరించాడు గిరి.


ఆ తరువాత ఆశ్రమ భవిష్యత్తుపై అంతా చర్చించుకున్నారు.

బాబాలంటే విపరీతమైన నమ్మకమున్న రాష్ట్రమంత్రి ఒకరిని

**ఒక అరగంట తరువాత ఆశ్రమంలో మందు పార్టీ ఏర్పాటు చేయబడింది. వీరమల్లు, సత్యం, వినయ్, నర్సింహులు బైఠాయించారు. ఈ లోపు యాదగిరి రానే వచ్చాడు. వస్తూ వస్తూనే అక్కడ నర్సింహులు కనబడడంతో ఆవేశపడిపోయాడు. 'ఉన్నావా? మూతలు తీసే ఇలాంటి కార్యక్రమాలకైతే ముందే వచ్చి కూర్చుంటవ్. పనులున్నప్పుడేమో పత్తాకు దొరకవ్. నేను వెళ్లేటప్పుడు ఎక్కడ చచ్చావ్‌రా' కోపాన్ని వెళ్లగక్కాడు గిరి.**

రహస్యంగా రప్పించినట్లు రప్పించి, ఆ విషయాన్ని ఆశ్రమ ప్రచారానికి వాడుకోవాలని నిర్ణయించారు. అతడిని ఒప్పించి రప్పించే బాధ్యత తను యాదగిరి మీద పెట్టారు. యాదగిరి, నర్సింహులును తీసుకొని బయలుదేరబోతుంటే వీరమల్లు వారించాడు. 'రేపు వెళ్ళండి. ముహూర్తం బాగుంది' అన్నాడు. దానికి గిరి 'సెంటిమెంటును ఆశ్రయించుకొని బతికేవాళ్లకు సెంటిమెంట్లు ఉండకూడదు' అని నర్సింహులును తీసుకొని వెంటనే పయనమయ్యాడు.

ఎలా తెలిసినప్పటికీ మంత్రి ఆశ్రమానికి వచ్చి వెళ్లిన విషయం పత్రికల వాళ్ళకు తెలిసిపోయింది. మంత్రి గురించి ఆరా తీస్తే ఆశ్రమం గురించి తెలిసింది. పత్రికలలో ఈ విషయం ప్రచురితమయ్యే వరకు పరిసరాలలో పనులు చేసుకునేవాళ్ళకు కూడా అది ఆశ్రమమని తెలియదు. దానిలో కొత్తగా ఒక బాబా వెలిశాడని తెలుసుకొని ముక్కున వేలేసుకున్నారు. అది మొదలు రోజూ బాబా గురించి ఏదో ఒక వార్త పత్రికలలో రావడం మొదలయ్యింది. ఈ తతంగాన్నంతా పరిశీలిస్తున్న నర్సింహులుకు ఇంతకుముందు అర్థం కానిదేదో ఇప్పుడు అర్థమైనట్లు అనిపించింది. అందుకే 'నీ బుర్రే బుర్రా' అంటూ గిరిని మెచ్చుకున్నాడు. మంత్రిని కలవడానికి వెళ్లినప్పుడు నర్సింహులు గిరి మీద విసుక్కున్నాడు. ఆ మాటనే గిరి గుర్తు చేస్తే అక్కడ రోజుల తరబడి పడిగాపులు పడలేక అలా ప్రవర్తించానని సంజాయిషీ ఇచ్చుకున్నాడు. మనమే వెళ్లి మన ఆశ్రమ వార్తలు రాయమంటే పత్రికలవాళ్లు ఇలా రాసేవాళ్లేనా? అని ఎదురు ప్రశ్నించాడు గిరి. మనం చెప్పేదొకటైతే వాళ్ళు రాసేదొకటి అసలు ఇలాంటి వాళ్లను ఎలా తీసుకుంటార్రా పత్రికలవాళ్లు అంటూ గిరి పక్కన కూర్చున్నాడు వినయ్.



తెలుగునాట ఏ క్వాలిఫికేషన్ లేకుండా చలామణీ అవుతున్నవాళ్లు ఇద్దరు. మొదటి వ్యక్తి రాజకీయ నాయకుడైతే రెండో వ్యక్తి విలేకరి. మండల స్థాయిలో జనాన్ని పీడించేవాళ్ల జాబితాలోకి మిగతావారితో పాటు కొందరు విలేకరులు కూడా వచ్చి చేరుతున్నారని బుద్ధిజీవులు లబలబలాడుతున్నారు. వాళ్ల తరువాతే మనం అర్థమయ్యిందా? మనకు మన ప్రచారంతోటే పని తప్ప, వాళ్ల తెలివితేటలతో కాదు. మనకు కావలసిన విధంగా నువ్వు రాసివ్వు. సమయం చూసి పేపర్లలో వేయిద్దాం' అన్నాడు గిరి. 'నేను రాసివ్వాలా?' ఆశ్చర్యం వ్యక్తం చేశాడు వినయ్. 'ఈ ఆశ్రమ రాజ్యాంగాన్ని రాసే అంబేద్కర్వు నువ్వే కద మామా- మరి నువ్వు రాయకపోతే ఇంకెవరు రాస్తారు చెప్పు? ఎదురు ప్రశ్నించాడు నర్సింహులు.

ఆ తరువాత కొద్ది రోజులకు 'కొలువు తీరిన కొత్త దేవుడు' శీర్షికన ఒక ప్రముఖ దినపత్రికలో వార్తా కథనం ప్రచురితమైంది. దీనితో బాబా ప్రత్యేకత ఏమిటో లోకానికి, గిరి శక్తియుక్తులేమిటో అతని మిత్రబృందానికి తెలిసివచ్చింది. ఇక అప్పటినుండి ఆశ్రమానికి వచ్చే భక్తుల సంఖ్యా, హుండీలో పడే డబ్బుల సంఖ్యా వరద సమయంలో గోదావరి నీటిమట్టం పెరిగినట్టుగా క్రమక్రమంగా పెరగసాగింది.

బాబా మహిమలను వివరించే చాటింపు దళాలను తయారుచేసి జనం మీదికి వదిలాడు గిరి. వాళ్లు పార్కులు, బస్‌స్టాండ్‌లు, అంగళ్ళు, రైల్వేస్టేషన్ల లాంటి రద్దీ ప్రదేశాలలో, మారుమూల గ్రామాలలో కష్టాలలో ఉన్న అమాయకులను ఆకర్షించి ఆశ్రమానికి పంపిస్తుంటారు. బాబా శక్తియుక్తులను తెలిపే సమాచారం ఉన్న పోస్టర్లు, బ్యానర్లను పరిసర గ్రామాలన్నింటా అతికించి వచ్చారు. ఒక శుభముహూర్తాన బాబా జనం ముందుకు వచ్చి ప్రసంగిస్తారని గిరి ప్రకటించేశాడు. ముందు బాబా ప్రసంగం. ఆ తరువాత ఆయనను అడగవలసిన ప్రశ్నలను- వాటిని అడిగే వ్యక్తుల ఎంపిక లాంటివన్నీ గిరి స్వయంగా చేశాడు. వీళ్ల భక్తులతో పాటు కూర్చొని భక్తుల కన్నా ముందే బాబాను ప్రశ్నలు అడుగుతారనీ, వాటికి బాబా ప్రసంగానికి వ్యాఖ్యాతగా వ్యవహరించే వినయ్ సమాధానాలిస్తాడని చెప్పాడు గిరి.

ఇది విని ఆశ్చర్యపడిన వీరమల్లు 'మన బాబాను మనమే ప్రశ్నలు అడగటమేమిటిరా?' అన్నాడు. మన ఎం.పీ.లు పైసలు తీసుకొని పార్లమెంటులో ఎవరికోసమో ప్రశ్నలు వేస్తున్నారా? లేదా? చెప్పు? మనం ఏం చేస్తున్నామన్నది కాదు. దాని ద్వారా మనకు ఎంత లాభమొస్తుందో అంచనా వేసుకోవాలి. అసలే వాడికి నత్తి. తప్పులు లేకుండా రెండు వాక్యాలు మాట్లాడితే గొప్ప. మిగతాదంతా వినయ్ చూసుకోవలసిందే. కనీసం ఓ పావుగంట పాటు కార్యక్రమాన్ని నడిపించాలా? వద్దా? ఎదురు ప్రశ్నించాడు గిరి. 'ఇప్పటిదాకా మనం హిందీ, ఇంగ్లీష్ లాంటి భాషలకు మాత్రమే అనువాదాలు చూస్తూ వస్తున్నాం. నత్తికి అనువాద ప్రసంగం నేటి నుండి చూడబోతున్నామన్నమాట' తనలో తాను గొణుక్కున్నట్టుగా అన్నాడు వీరమల్లు.

విసుర్లు చాలుగానీ, నేను జిల్లా కేంద్రానికి వెళ్తున్నా, కార్యక్రమం సజావుగా సాగేందుకు వినయ్‌కు సహకరించు' పురమాయించాడు గిరి.

ఆ రాత్రి దొంగతనంగా తగిలించిన వైర్ల ద్వారా వచ్చిన కరెంటుతో ఆశ్రమం అంతా విద్యుద్దీపాలతో వెలిగిపోతుండగా బాబా



వేదికపైకి వచ్చాడు. ఒక్కసారి అక్కడికి వచ్చిన భక్తులందరినీ కలియజూసి రెండు చేతులూ పైకెత్తి అటూ ఇటూ ఊపాడు. ఆ తరువాత పక్కనే నిలబడ్డ వినయ్ చేతి నుండి మైక్ తీసుకొన్నాడు. కొద్దిసేపు ఆగి- 'లోకవంతా మిద్దె' అన్నాడు. వినయ్‌కు వినకూడనిదేదో విన్నట్టనిపించింది. ఆలస్యం చేయకుండా బాబా చేతి నుండి మైకు తీసుకున్నాడు. ఈ లోకమంతా మిథ్య అని భావవాదం చెబుతోంది. బాబా గారు ఆ విషయమే సెలవిచ్చారు అన్నాడు. అతని చివరి మాట పూర్తయ్యిందో లేదో, భక్తులలో కలసి కూర్చున్న వీళ్ల మనుషులు, రాసి తెచ్చుకున్న ప్రశ్నలు అడగడం మొదలుపెట్టారు. వినయ్ వాటికి ఓపికగా జవాబులు చెబుతూ వచ్చాడు. అంతా అయిపోయిందని అనుకుంటున్న సమయంలో ఒక భక్తుడు లేచి "అయ్యా! బాబాగారు- లోకవంతా మిద్దె" అని అన్నారు. మీరేమో దానిని మిథ్య అనుకొని జవాబులిచ్చారు. బాబా మిద్దె అనడానికి కారణమేదో ఉండే ఉంటుంది సెలవియ్యండి అని కూర్చున్నాడు.

ఆ మాటకు వేదిక పక్కనే నిలబడ్డ వీరమల్లు 'చచ్చిందిరా గొర్రె' అంటూ వినయ్ వైపు చూశాడు. వినయ్ ఏమాత్రం తొట్రుపడలేదు. మెల్లగా గొంతు సవరించుకొని ఈ విషయంలో మీ స్పందన సరియైనదే. బాబాల మాటలకు బహుళ అర్థాలు. నాకూ, నాతో పాటు వున్న చాలా మందికి 'మిథ్య' అన్నట్లే వినిపించింది. మీకు మాత్రం మిద్దెలాగా అ(వి)నిపించింది. కాస్త పరిశీలించి చూసినట్లయితే, మీకు వినిపించిన అర్థం కూడా కరెక్టే. ఎందుకంటే 'మిద్దె' సౌఖ్యానికి సంకేతం. బతికినంత కాలం మనిషి సుఖంగా బతకాలని బాబాగారి ఉద్దేశ్యమై ఉంటుంది అన్నాడు. తరువాత ఎలాంటి ప్రశ్నలు రాకపోవడంతో ఆ రోజు కార్యక్రమాన్ని అక్కడితో ముగించారు.

ఒక అరగంట తరువాత ఆశ్రమంలో మందు పార్టీ ఏర్పాటు చేయబడింది. వీరమల్లు, సత్యం, వినయ్, నర్సింహులు భైఠాయించారు. ఈ లోపు యాదగిరి రానే వచ్చాడు. వస్తూ వస్తూనే అక్కడ నర్సింహులు కనబడడంతో ఆవేశపడిపోయాడు. 'ఉన్నావా? మూతలు తీసే ఇలాంటి కార్యక్రమాలకైతే ముందే వచ్చి కూర్చుంటవ్. పనులున్నప్పుడేమో పత్తాకు దొరకవ్. నేను వెళ్లేటప్పుడు ఎక్కడ చచ్చావ్‌రా' కోపాన్ని వెళ్లగక్కాడు గిరి. నువ్వే కదా వీలు చేసుకొని 'ఎమ్మార్వో'ను కలసిరమ్మంది' అన్నాడు నర్సింహులు. ఆ మాటకు గిరి మెల్లగా చల్లబడ్డాడు. తరువాత ఇంకేమీ మాట్లాడలేదు. మందు పార్టీ మొదలయ్యింది. తలా ఒక పెగ్గు చేతుల్లోకి తీసుకున్నారు. వీరమల్లు సిప్ చేసిన పెగ్ కింద పెడుతూ 'మన సత్తిగాడికి మిద్దె కావాలటరోయ్' అన్నాడు గిరిని ఉద్దేశించి.

అందరూ గొల్లుమన్నారు. సత్యం కూడా సన్నగా నవ్వాడు. ఆ నవ్వులో సిగ్గుపాలు ఎక్కువగా కనిపించింది. ఎంతో కష్టపడి వినయ్ రిహార్సల్ చేయించాడా ఆఖరికి ఇచ్చిన ఆ మూడుముక్కలు కూడా సరిగా పలుకలేకపోయాడ్రా అన్నాడు నర్సింహులు. 'కొత్త కదా! జనాన్ని చూసి జడుసుకున్నట్టున్నాడులే మామా' సర్దిచెప్పాడు యాదగిరి. పార్టీ పూర్తయి అందరూ లేచి నిద్రకు వెళ్తుంటే గిరి నర్సింహులును ఆగమన్నట్టు సైగ చేశాడు. అందరూ వెళ్లిపోయాక మెల్లగా అడిగాడు 'ఆ రెవిన్యూవాడు ఏమంటున్నాడురా' అని.

మనం ఎంత ప్రభుత్వ భూమిని ఆక్రమించుకున్నామని కాకుండా ఆశ్రమం పేరు మీద మన నుండి ఎంత డబ్బు గుంజాలా అని ఆలోచిస్తున్నాడ్రా అన్నాడు నర్సింహులు. 'మరింకేం! వాడి అంతరంగం అర్థమయ్యింది. వాన్ని డబ్బుతో కొడదాం. అది చాలా శక్తివంతమైనది. దాని దెబ్బకు వాడి దిమ్మ తిరిగి మళ్లీ వాడు ఇటు వైపు కన్నెత్తి కూడా చూడకూడదు. సరేనా? అన్నాడు. 'అలాగే', తలూపాడు నర్సింహులు. ఇద్దరూ నిద్రకు లేచారు. మరునాటి నుండి గిరి తన కార్యకలాపాలను ఒక్కొక్కటిగా విస్తరించసాగాడు. బాబా మహిమలు తెలిపే వీడియో క్యాసెట్ల తయారీకి స్క్రిప్టు సిద్ధం చేయించాడు. ఆశ్రమ పరిసరాలలోని ప్రభుత్వ భూములతో పాటు రైతుల భూములను కలిపి ప్లాట్లు చేసేందుకు పథకం వేశాడు. మండలాధ్యక్షుడిపై అవిశ్వాస తీర్మానం పెట్టాల్సిందిగా ఇతర పార్టీల సభ్యులను దగ్గరుండి రెచ్చగొట్టాడని గిరి మీద ఆరోపణలు వెల్లువెత్తాయి.

ఆశ్రమానికి విదేశీ నిధులు తెప్పించేందుకు కావలసిన వివరాలు తెలుసుకునేందుకు తానొక్కడే హైదరాబాద్ వెళ్లి వచ్చాడు. వీటన్నిటినీ జాగ్రత్తగా గమనించిన వినయ్ ఒకరోజు గిరిని గట్టిగా నిలదీసాడు. మనం అనుకున్నదేమిటి? నువ్వు చేస్తున్నదేమిటి? అన్నాడు. దీనితో 'నేను చేసేది నా ఒక్కడికోసమేనా అందులో మీరు

***ఆశ్రమానికి విదేశీ నిధులు తెప్పించేందుకు కావలసిన వివరాలు తెలుసుకునేందుకు తానొక్కడే హైదరాబాద్ వెళ్లి వచ్చాడు. వీటన్నిటినీ జాగ్రత్తగా గమనించిన వినయ్ ఒకరోజు గిరిని గట్టిగా నిలదీసాడు. మనం అనుకున్నదేమిటి? నువ్వు చేస్తున్నదేమిటి? అన్నాడు.***

వాటాదారులు కారా' గిరి ఇంకా ఏదో అనబోతుండగా బాబా రెండవ విడత దర్శనపు మీటింగ్ ఏర్పాట్లు పూర్తయ్యాయిరోయ్ అంటూ వీరమల్లు అక్కడికి రావడంతో ఆ విషయాన్ని అక్కడే ఆపేశాడు గిరి. ఈ సంగతి తరువాత మాట్లాడుదాం కానీ ముందు బాబా ప్రసంగం విషయం చూసుకో అని అక్కడి నుండి వెళ్లి పోయాడు.

మలి వాక్య ప్రసంగం చేయడానికి బాబా వేదికపైకి వస్తుంటే వినయ్‌లో తెలియని బెరుకేదో ప్రారంభమయ్యింది. తాను అంటించిన మందుపాతర పక్కన తానే నిలబడివున్నట్లు భావించసాగాడు. బాబా మాటలలో ఏ మాటను అతడు ఎట్లా పేలుస్తాడో (పలుకుతాడో) తెలియకపోవడమే ఆ బెరుకుకు కారణం. బాబా ఒకసారి భక్తులను కలియజూసి గాలిలోకి కుడి చేయిని ఊపి మైకు తీసుకొని 'అంతా సత్తం!' అన్నాడు. ఆ మాటలకు వినయ్ సగం చచ్చిపోయాడు అయినా ఆ భావాన్ని బయటికి కనిపించనీయకుండా జాగ్రత్తపడి వ్యాఖ్యానం ప్రారంభించాడు.

'సత్యం సార్వజనీనమైనది. ప్రజలు సత్ప్రవర్తనులైనప్పుడు సమాజం సుఖశాంతులతో తులతూగుతుంది' వ్యాఖ్యానం కొనసాగుతుండగానే ఒక భక్తుడు వినయ్‌కు అడ్డు తగిలాడు. బాబా అన్నదొకటి మీరు చెప్పేదొకటి. ఆయన 'అంతా సత్తం' అన్నాడు. తమరేమో సత్యం అని భ్రమపడి వ్యాఖ్యానం చేసేస్తున్నారు అన్నాడు. ఈ హఠాత్పరిణామానికి ప్రశ్నలు వేసేందుకు కాచుకుకూర్చున్నవాళ్ళు తెల్లముఖం వేశారు. వినయ్ మాత్రం వెంటనే సర్దుకున్నాడు. 'బాబా అన్నదే కాదు మీరు విన్నది అదే విన్నానని అనుకున్నది కూడా నిజమే. ఎందుకంటే 'సత్తం' అనే మాట 'సత్యం' అనే మాటంత సత్యమైనది. మనిషి ఎంతకాలం జీవించినా చావు తప్పదు. కనుక ఇందులో కఠిన వాస్తవం ఉందే తప్ప అభ్యంతకరమైనది ఏమీ లేదు అని ముగించాడు.

అదే రాత్రి మిత్రులంతా ఒక సమావేశం ఏర్పాటు చేసుకున్నారు. గిరి చేస్తున్న కార్యకలాపాలపై వినయ్ మాట్లాడాడు. స్థానిక రాజకీయాల్లో తలదూర్చడం, రైతుల భూములు ఆక్రమించజూడడం మంచిది కాదన్నాడు. ఆశ్రమం ప్రారంభించి ఐదు నెలలు కూడా కాలేదు. అప్పుడే మనకీ దందాలన్నీ అవసరమా అన్నాడు. దానికి గిరి, 'మోసానికి దిగినాక మొదలేమిటి? చివరేమిటి? అని ఎదురు ప్రశ్నించాడు. ఈ ఆశ్రమాన్ని పెట్టింది పొట్టపోసుకోవడానికేగానీ ఇతరుల పొట్టలు కొట్టడానికి కాదుకదా! మొదట చెప్పిన మాటను చివరిదాకా నిలబెట్టుకునే ఉద్దేశ్యం నీకు లేదని అర్థమవుతూనే ఉంది. ఇదే నీ జవాబయితే నేను ఒక్క క్షణం కూడా ఇక్కడ ఉండను అని అక్కడి నుండి వెళ్లిపోయాడు. ఈ పరిణామానికి అందరూ అవాక్కయ్యారు. గిరి వెంటనే తేరుకొని వినయ్‌ను సముదాయించి తీసుకురమ్మని మిగతా మిత్రులను పంపించాడు. అతడు తన నిర్ణయాన్ని మార్చుకోకపోగా ఆశ్రమం నుండి బయటికి వెళ్లిపోయాడు. చేసేది లేక మిత్రులు యాదగిరి వద్దకు తిరిగివచ్చారు. యాదగిరికి తాను తొందరపడ్డాననిపించింది. ఆశ్రమం అతను చూసుకుంటే మిగతా వ్యవహారాలు తాను నడపాలనుకున్నాడు. కానీ అనుకోకుండా ఇలా అయ్యింది.

ఈ సత్తిగాడికి అసలే నత్తి. వాడి నత్తిని మొత్తం నెత్తికెత్తుకుని సరిచేసి చెప్పే సమర్థుడు తమలో ఎవడూ లేడు. వీడు కనుక మళ్లీ వేదిక ఎక్కినట్లైతే తమ బండారం నిజంగానే బయటపడుతుందనుకున్నాడు పైసా పెట్టుబడిలేని ఆశ్రమ వ్యాపారంలో అంతా లాభమే. బంగారుబాతులాంటి ఆశ్రమాన్ని చేజేతులా నాశనం చేసుకోవడాన్ని అతను ఊహించలేకపోతున్నాడు. అసలు వినయ్ ఇట్లా చేస్తాడని అనుకుంటే కార్యక్రమాన్ని వేరే విధంగా ప్లాన్ చేసుకునేవాన్ని అనుకున్నాడు. కొద్దిసేపు మథనపడి ఎలాగైనా ఆశ్రమాన్ని కొనసాగించాల్సిందేనని తనకు తానే గట్టిగా సర్ది చెప్పుకొని నర్సింహులును కేకేశాడు. సత్యం, వీరమల్లు, నర్సింహులు, యాదగిరి మందు మీద కూర్చున్నారు.

మందు గొంతుల్లోకి దిగుతున్నా చాలాసేపు ఎవరి నోటి నుండి మాటలు బయటికి రాలేదు. ఆఖరికి గిరే అడిగాడు మిత్రుల్ని- 'ఏమన్నాడ్రా వాడూ' అని. 'గిరిగా నీది గిరీశాన్ని గిరికీలు కొట్టించే తెలివట- నువ్వు తలపెట్టిన పనులలో తప్పకుండా గెలుస్తావని తన మాటగా చెప్పమన్నాడు అన్నాడు నర్సింహులు. అంతకు ముందు తీసిన పాస్‌పోర్టు ఉందికదా, ఫారిన్ వెళ్లే ఆలోచన ఉందిరా వాడికి అన్నాడు వీరమల్లు. 'బతకడానికి భారతదేశాన్ని మించిన దేశం లేదు. ఇక్కడ బతకలేనివాడు ఇంకెక్కడా బతకలేడు. దోచుకున్నవాడికి దోచుకున్నంత. వాడిది చదువు తెలివి. మనదేమో లంగ తెలివి. ఇప్పటి లోకంలో లంగలదే రాజ్యం. కాబట్టి మన రాజ్యాన్ని మనమే తయారు చేసుకుందాం సరేనా?' అన్నాడు గిరి. అతని మాటలకు అందరూ ఆరాధనాపూర్వకంగా చూశారు. ఆ ఆనందంలో మిత్రులు పెగ్గు మీద పెగ్గు పోస్తున్నారు. గిరి కూడా తాగుతున్నా అతనికి నిషా ఎక్కడం లేదు. ఆశ్రమం ఆలోచనలతో అతడు కుదురుగా కూర్చోలేకపోతున్నాడు. లోపల ఒకటే గుంజాటన. ఇలా పెనుగులాడుతున్న గిరి మనసులో ఒక ఆలోచన మెరుపులా మెరిసింది.

'మాటల కంటే ముందు సైగల మీద ఆధారపడి జీవించాడు మనిషి. సైగలతో అతని సహజీవనం సుదీర్ఘమైనది. ఈ నత్తితో నానా తిప్పలు పడేకన్నా సైగలతో వ్యవహారం నడిపితే ఆశ్రమ వ్యవహారం సజావుగా సాగుతుంద'నిపించింది. 'లోకంలో పాపం పెరిగిపోయింది. పాపం తగ్గేదాకా బాబా మౌనముద్రలోనే ఉంటారు. కేవలం సైగలతో మాత్రమే జీవిస్తారు. ఇక సైగలతోటే దీవిస్తారు అని ప్రకటిస్తే' అనుకున్నాడు. 'అప్పుడు ఈ ప్రశ్నలుండవు. వాటికి ఈ వ్యాఖ్యానాలుండవు' అనుకున్నాడు. అనుకున్నదే తడవుగా దిగ్గున లేచి నిలబడ్డాడు.

'ఇదిగో ఇది తాగరా' అంటున్న నర్సింహులు మాటలను వినిపించుకోకుండా ఆశ్రమ ఆవరణలో అటూ ఇటూ నడవసాగాడు.

అతను నడుస్తున్నాడు.

అతని ఆలోచనలు మాత్రం పరుగులు తీస్తున్నాయి!

**మందు గొంతుల్లోకి దిగుతున్నా చాలాసేపు ఎవరి నోటి నుండి మాటలు బయటికి రాలేదు. ఆఖరికి గిరే అడిగాడు మిత్రుల్ని- 'ఏమన్నాడ్రా వాడూ' అని. 'గిరిగా నీది గిరీశాన్ని గిరికీలు కొట్టించే తెలివట- నువ్వు తలపెట్టిన పనులలో తప్పకుండా గెలుస్తావని తన మాటగా చెప్పమన్నాడు అన్నాడు నర్సింహులు. అంతకు ముందు తీసిన పాస్‌పోర్టు ఉందికదా, ఫారిన్ వెళ్లే ఆలోచన ఉందిరా వాడికి అన్నాడు వీరమల్లు.**

